
2 లో..

**ఘనంగా తుంగ బాలు జన్మదిన వేడుకలు**

జాతీయ తెలుగు దినపత్రిక


ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 11 జూన్ 2026 పేజీలు : 14

## అడ్డుగా ఉన్న చెట్లను తొలగింపు

### మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్

**ఆలేరు జూన్ 10 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో ఆరో వార్డు బహదూర్పేటకి వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న వాగులో చెట్లు ఉండడం చూసి ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్



అంగిడి ఆంజనేయులు బుధవారం వాటిని జెసిబి సహాయంతో తొలగించేందుకు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కానుగు బాలరాజు, వట్టిపెల్లి శ్రీనివాస్, జట్ట సిద్ధులు, మల్లెల శ్రీకాంత్, వానరాశి మార్క్, కూల బిక్షపతి, సిద్ధులు ,లక్ష్మణ్ ,నరసయ్య, బాలస్వామి ,భాస్కర్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం ప్రధాన ధ్యేయం

**ప్రభుత్వం రైతుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది**

**నీటిపారుదల, రహదారులు, వ్యవసాయం, అన్ని రంగాలలో నల్గొండ జిల్లాను అభివృద్ధి**

**పంట మార్పిడి పై అధికారులతో పాటు, మహిళా సంఘాలు అందరూ అవగాహన కల్పించాలి**

**ధాన్యం సేకరణలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్గొండ జూన్ 10(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

: నీటిపారుదల, రహదారులు, వ్యవసాయం, అన్ని రంగాలలో నల్గొండ జిల్లాను అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రైతు సంక్షేమం ప్రధాన ధ్యేయంగా తమ ప్రభుత్వం రైతుకు అత్యంత ప్రాధాన్యత...మిగతా 2లో

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే

**దామరచర్ల, జూన్ 10,( ప్రజాజ్యోతి ):**

మండలంలోని వాడపల్లి శివారులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వాడపల్లి గాంధీనగర్ కాలనీకి చెందిన బత్తుల ధనుంజయరావు, ఉప్పతల నరసింహారావు ల పార్థివ దేహాలను మిర్యా లగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుల కుటుంబాలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కొర్ర నాగునాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ పొదిల శ్రీనివాస్, వార్డు సభ్యులు దుర్గ, చెన్నయ్య, బత్తుల శ్రీను, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.




8

**ప్రజా భాగస్వామ్యంతో ముగిసిన వార్డు సభలు..**

## పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**


2

# ఘనంగా తుంగ బాలు జన్మదిన వేడుకలు

ఆలేరు జూన్ 10 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్వి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు జన్మదిన వేడుకలను బుధవారం బిఆర్ఎస్వి తెలంగాణ ఉద్యమకారుల నాయకులు కేమెడీ సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనసూయ, పార్టీ నాయకులు మధు, యెహోను, వెంకటేష్, బిఆర్ఎస్వి నాయకులు బండ రమేష్, శ్రీధర్, కనకరాజు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులుగా శ్రీనివాస్



ఆలేరు జూన్ 10 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అధ్యక్షులుగా ఎలగల శ్రీనివాస్ ఇన్చార్జి వెలగల భాస్కర్ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు గంధ మల్ల లింగస్వామి హాజరై వారికి నియమక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఇన్చార్జి శ్రీశైలం, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు ఆడెపు ఉపేందర్, టౌన్ ప్రెసిడెంట్ సోమ రుషి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

ఆలేరు జూన్ 10 ప్రజా జ్యోతి

పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామంలో అంగన్వాడి కేంద్రం పాఠశాల హెల్త్ సబ్ సెంటర్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరేలా కృషి చేయాలన్నారు. పిల్లలకు నిర్వహిస్తున్న పరీక్షలు అందిస్తున్న వైద్య సేవల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు ప్రతినెల పిల్లల ఎత్తు బరువు పరీక్షలు చేయించి వారి ఎదుగుదలను పర్యవేక్షించేలా చూడాలని సూచించారు. దీంతో పిల్లల ఆరోగ్య స్థితి ఎదుగుదల స్పష్టంగా తెలుస్తుందని తెలిపారు. చిన్నారుల తల్లులు కూడా క్రమం తప్పకుండా హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించుకోవాలని కల్లులు ఆరోగ్యంగా ఉంటేనే పిల్లల ఆరోగ్యం ఎదుగుదల మెరుగుగా ఉంటుందన్నారు. నిర్మాణ దశలో నిలిచిపోయిన నూతన అంగన్వాడి భవనాన్ని పరిశీలించి మిగిలిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని భవన నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభించని డైనింగ్ హాల్ నూతన తరగతి గదులను పరిశీలించి ప్రారంభంలో జపాయానికి కి గల కారణాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు నాణ్యమైన బోధన విద్యార్థుల ఉత్తీర్ణత శాతంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

# రైతు సంక్షేమం ప్రధాన ధ్యేయం

## ప్రభుత్వం రైతుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది

## నీటిపారుదల, రహదారులు, వ్యవసాయం, అన్ని రంగాలలో నల్గొండ జిల్లాను అభివృద్ధి

## పంట మార్పిడి పై అధికారులతో పాటు, మహిళా సంఘాలు అందరూ అవగాహన కల్పించాలి

## ధాన్యం సేకరణలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)



ఇస్తున్నదని అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయం ఇందిరా భవన్లో జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, ధాన్యం సేకరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. నల్గొండ జిల్లా అంతటికి సాగునీరు అందించి జిల్లాను సస్యశ్యామలం చేయడమే ధ్యేయమని, అందుకే ఏ ఎం ఆర్ పి కాలువల లైనింగ్, బ్రాహ్మణ వెల్లెముల, ఎస్ఎల్బీసీ సొరంగం వంటివి చేపట్టినట్లు తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద పెండింగ్లో ఉన్న మైనర్లు, సబ్ మైనర్ల పై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాగా నార్కెట్పల్లి మండలం, కొండపాకోని గూడెంలో ఒక రైతుకు సంబంధించిన పొలంలో 40 మీటర్ల మేర కాలువ పనులు ఆగిపోయిన విషయం అధికారులు మంత్రికి దిష్టికి తీసుకురాగా, జిల్లా కలెక్టర్ నిదుల నుండి రైతుకు నష్టపరిహారం మంజూరు. చేసి వెంటనే పనులు ప్రారంభించాలని మంత్రి అక్కడికక్కడే కలెక్టర్ ను ఆదేశించారు. కొండపాకోని గూడెం చెరువు నిండితే దోమలపల్లి చెరువు నిండుతుందని, తద్వారా ఇతర చెరువులు నింపుకునేందుకు అవకాశం ఉందని, మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందుతుందన్నారు. ధాన్యం సేకరణలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో



నిలవడం పట్ల ఆయన జిల్లా కలెక్టర్ ను అభినందించారు. నల్గొండ జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ధాన్యం పండిందని, అయితే ప్రతి సీజన్లో రైతులు వరినే పండించకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. పంట మార్పిడి పై అధికారులతో పాటు, మహిళా సంఘాలు అందరూ అవగాహన కల్పించాలన్నారు. ఆర్ అండ్ బి రహదారులపై సమీక్ష సందర్భంగా నార్కెట్ పల్లి వద్ద ఆర్ఓబి పనులు చేపట్టేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని, మిగిలిపోయిన భూసేకరణకు సంబంధించి చెల్లింపులు చేసి పిఎన్ జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేస్తూ పనులు వేగవంతం చేసేందుకు కలెక్టర్ వద్ద ఉన్న నిధులను వినియోగించుకోవాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్ రెడ్డి, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పిచ్చయ్య, పౌర సరఫరాల డిఎం రామ్ పతి నాయక్, ఇతర అధికారులు ఉన్నారు.



# టిఆర్ఎస్ మండల అధ్యక్షులుగా గంపల విజయ్

**ఆలేరు జూన్ 10 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామానికి చెందిన గంపల విజయ్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులుగా బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జి కందడి మణిపాల్ రెడ్డి వారికి నియమక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కవితకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపితానికి కృషి చేస్తామన్నారు.

# రాష్ట్ర వైశ్య మహాసభలో కోదాడకు ప్రాతినిధ్యం

**కోదాడ టౌన్, జూన్ 10 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గంలో కోదాడ పట్టణానికి తగిన ప్రాతినిధ్యం లభించింది. గత 30 సంవత్సరాలుగా వైశ్య సంఘం లో పలు కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటు సంఘ ఐక్యత కోసం పనిచేస్తున్న పట్టణానికి చెందిన గరినే శ్రీధర్ రాష్ట్ర రాజకీయ విభాగపు ఉపాధ్యక్షునిగా, వంగవీటి శ్రీనివాసరావు రాష్ట్ర మీడియా కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులయ్యారు. గరినే శ్రీధర్





గతంలో మునగాల వైస్ ఎంపీపీగా ఎంపీపీగా పదవులను నిర్వహించాడు. వైశ్య సంఘంలో సూర్యాపేట జిల్లా సంఘం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడంతోపాటు ప్రస్తుతం కోదాడ పట్టణ కాంగ్రెస్ కోశాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. వంగవీటి శ్రీనివాసరావు గతంలో వైశ్య సంఘంలో పలు పదవులు నిర్వహించి ప్రస్తుతం సూర్యాపేట జిల్లా వైశ్య సంఘం మీడియా చైర్మన్ గా, టీయూడబ్ల్యూజే 143 యూనియన్ నియోజకవర్గ అధ్యక్షునిగా బాధ్యతలను నిర్వహిస్తున్నాడు. వీరిని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, ఆవోపా జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు యర్ర శ్రీనివాసరావు, వైశ్య ప్రముఖులు గరినే కోటేశ్వరరావు, పైడిమరి సత్యబాబు, పైడిమర్రి వెంకటనారాయణ, రాయపూడి వెంకటనారాయణ, వెంపటి మధు, చల్లా రామ్మూర్తి, చల్లా ప్రకాష్ రావు, కందిబండ వెంకటేశ్వరరావు యాదా సుధాకర్, స్వర్ణ భారతి, అవోప, వాసవి క్లబ్స్ బాధ్యులు అభినందించారు.

## నాగభూషణం దశదిన కర్మలో పాల్గొన్న పద్మశాలి సంఘం నాయకులు

**ఆత్మకూర్ ఎం జూన్ 10 (ప్రజా జ్యోతి)**



ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఎలగందుల నాగభూషణం ఇటీవల మృతి చెందగా, బుధవారం దశదిన కర్మ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆత్మకూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు తౌర్ర విష్ణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగభూషణం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# చామాపురంలో జయశంకర్ బడిబాట కార్యక్రమం

## ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెంచాలని పిలుపు

**ఆలేరు, జూన్ 10 (ప్రజా జ్యోతి):**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని చామాపురం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె. రఘురామ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వాకిటి లింగారెడ్డి, గ్రామ కార్యదర్శి అవనిత, ఎఎపి బి. జయమ్మ, ఉపాధ్యాయులు బోనాల రమేష్, ఎం. నాగరాజం, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కె. రఘురామ్ రెడ్డి మాట్లాడుతూ చామాపురం గ్రామానికి ప్రీ-ప్రైమరీ సెక్షన్ మంజూరైందని తెలిపారు. అలాగే టీచర్లు, ఆయా పోస్టులు కూడా మంజూరయ్యాయని చెప్పారు. అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ నెల 16వ తేదీలోపు మోటకొండూర్ ఎంఆర్సీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి వెలుపల ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించడంతో పాటు, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అవగాహన కల్పించాలని సర్పంచ్ వాకిటి లింగారెడ్డి గ్రామస్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి చిన్నారి విద్యాభ్యాసం కోసం గ్రామస్థులు సహకరించాలని కార్యక్రమంలో పాల్గొన్నరూ.

# తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి మామ మరణం

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, యాదగిరిరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం





సంస్థాన్ నారాయణపురం, జూన్ 10, (ప్రజాజ్యోతి) : సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి మామ చిట్యాల సత్తిరెడ్డి గుండెపోటుతో మరణించడంతో ఆయన అంత్యక్రియలను ఏకైక కూతురు సరళ నిర్వహించారు. సంస్థాన్ నారాయణపురం మండలం లింగంవారి గూడెం గ్రామానికి చెందిన సత్తిరెడ్డి మరణించడంతో సిపిఐ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ మాజీ ఎమ్మెల్యే ఉజ్జని యాదగిరిరావు, టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి లతో పాటు పలువురు సిపిఐ, ఇతర పార్టీల నేతలు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి ఏకైక కూతురు సరళ తండ్రి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

# ఘనంగా సంకినేని జన్మదిన వేడుకలు

**తుంగతుర్తి, జూన్ 10, (ప్రజా జ్యోతి):**

బిజెపి రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వర రావు జన్మదిన వేడుకలు భారతీయ జనతా ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి సంకినేని ఆయురారోగ్యాలతో నిండు నూరేండ్లు జీవించాలాని, ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఉప్పల లింగయ్య, గాజుల మహేందర్, యల్లబోయిన భిక్షం,రామచంద్రు,పులిపంపుల సైదులు, లింగమల్లు, పాపారావు,రఫిక్, సందీప్,నవీన్, అంజయ్య, వెంకటనారాయణ, విజయ్, సుధాకర్, నాగయ్య, నర్సయ్య, రవి, వెంకన్న,రమేష్, కొమరయ్య,అనిల్,కుమార్,భరత్, నరేందర్, రావన్,బాలకోటి, సందీప్,శంకర్,సౌనయ్య తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

## – ?భవన నిర్మాణ కార్మికుల సమ్మెకు 'బీఆర్‌టీయూ' మద్దతు

## జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి డిమాండ్



చౌటుప్పల్, జూన్ 10 ( ప్రజా జ్యోతి ) : భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి డిమాండ్ చేశారు. చౌటుప్పల్, సంస్థన్ నారాయణపురం మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెకు బీఆర్‌టీయూ అనుబంధ సంఘం బుధవారం పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించిన మాధవరెడ్డి కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు... రెక్కాడితే గాని డొక్కాడని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం తగదన్నారు.

వారి సమస్యలను పరిష్కరించి, సంక్షేమానికి తగిన చర్యలు తీసుకునేంత వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు గుండబోయిన రాములు, గౌరవ అధ్యక్షుడు బండారి మార్క్ మలియా, కౌన్సిలర్ కొయ్యడ శేఖర్‌గౌడ్,బాలముని నరసింహ, చుక్క యాదయ్య, దశరథ్, బద్రి, గాలయ్య, లందగిరి వెంకటేశం, ఎర్రం శ్రీనివాస్, ఓదరి యాదయ్య, సుర్వి యాదయ్యగౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, రాకేష్, మున్నా, జన్నవాని వెంకటేశం, బాతురాజు మహేష్, గజ్జల రాజు, బోడ నాగరాజు, యాదగిరి, లింగస్వామి, చామల వెంకటేష్, నరసింహ, వెంకటేష్, బిక్షపతి, రాజు, పాపయ్య పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి రాహుల్ రెడ్డికి సన్మానం



**ఆలేరు జూన్ 10 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామా పంచాయతీ కార్యదర్శి రాహుల్ రెడ్డి బదిలీపై వెళ్తున్న క్రమంలో గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ బుధవారం శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాహుల్ రెడ్డి మాట్లాడుతూ మొదటగా టంగుటూరికే పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టానని ఐదు సంవత్సరాలు గ్రామపంచాయతీలో తమ వంతు సేవలు అందించామని అందుకు ప్రతి ఒక్కరు సహకరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూపెల్లి అక్షయ రాజు, వార్డు సభ్యులు మనీషా,సబిత,రమేష్,లత,వంశీ,మధుసూదన్,సుభాష్,రవి, సంపత్ , కారోబార్ బాపురెడ్డి,వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధే ధ్యేయం

## చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్

## 14వ వార్డులో ఘనంగా 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' గ్రామసభ



**చౌటుప్పల్, జూన్ 10 ( ప్రజా జ్యోతి ):**

పట్టణాల సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన కోసమే ప్రభుత్వం 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'ను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని చౌటుప్పల్ మున్సిపల్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ?పట్టణాల్లో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని చైర్మన్ పేర్కొన్నారు.

99 రోజుల ప్రణాళికలో భాగంగా వార్డులో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఈ సందర్భంగా ఆమె ప్రజలకు వివరించారు. వార్డులో ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ప్రత్యేక నిధులతో వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# చిమిరియాలలో 2.27 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 10, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం చిగురియాల గ్రామంలో ఆరుగురు వ్యక్తులకు 2, 27,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి బుధవారం అందజేశారు. గ్రామానికి చెందిన మల్లేపల్లి మోహన్ రెడ్డికి 60000, మల్లేపల్లి బాలమణికి 55,000, సుర్వి పద్మకు 23,500, దామా ముత్యాలు కు 60000, ముద్దంగుల ముత్తమ్మకు 11000, సురభి వెంకటయ్య కు 18 వేల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. వీటిని బుధవారం లబ్ధిదారులకు



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఉప్పల అందాలు యాదయ్య, వార్డు సభ్యుడు దామ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కేశాలి దిలీప్, నాయకులు కేసాని రాజు, సుర్వి ముత్యాలు, మద్రి ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# హాలియా ను ప్లాస్టిక్ రహితంగా మార్చడమే లక్ష్యం

## – మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,జూన్10(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించి ముందుకు సాగాలని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. 99 రోజుల కార్యచరణలో భాగంగా బుధవారం 4 5 9 వార్డుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించి పరిశుభ్రమైన హరిత హాలియా నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ సలహాదారులు కడమంచి శ్రీను,చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్,చెరుపల్లి ముత్యాలు,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మొహినుద్దీన్,కో ఆప్షన్ సభ్యులు చెన్ను రాజేశ్వరి,వర్కాల శేఖర్ రెడ్డి,మహమ్మద్ రషీద్,ఎస్ ఐ సాయి ప్రశాంత్,అంగన్వాడి టీచర్స్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఉచిత విద్య వైద్యం అందిస్తాం

**టిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ మణిపాల్ రెడ్డి**



**ఆలేరు జూన్ 10 ప్రజా జ్యోతి**

టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి మహిళ నాయకురాలు కవిత సీఎం అయితే రాష్ట్రంలో విద్య వైద్యం ఉచితంగా అందిస్తామని టిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి కందడి మణిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గుండ్లగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంపల విజయ్ కుమార్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారితోపాటు భీమ గాని వెంకటేష్, బర్రె ప్రభాకర్, తోపాటు 20 మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరణంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ యువకులు పార్టీలో అధిక సంఖ్యలో చేరాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళా సీఎం కాలేదు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే టిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కవిత సీఎం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగాలి

చౌటుప్పల్ , జూన్ 10 ( ప్రజా జ్యోతి ) : గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాభివృద్ధిని వేగవంతం చేయాలని జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) శోభారాణి అన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం చిన్నకొండూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన గ్రామ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామస్థుల భాగస్వామ్యంతోనే అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతమవుతాయని పేర్కొన్నారు. సభలో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, రహదారులు, గృహ నిర్మాణ పథకాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామస్థులు తమ సమస్యలు, వినతులను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను సీఈఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో బి. విజయ్‌కుమార్, ఎంపీఓ అంజిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ శాఖల ఏఈలు, ఏపీఓ, జీపీఓ, వివిధ మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, పాల్గొన్నారు




# "రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.. ప్రతి ప్రాణం అమూల్యం"

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**యువకులకు హెల్మెట్లు పంపిణీ**





**భూదాన్ పోచంపల్లి, జూన్ 10 (ప్రజాజ్యోతి):**

మండలంలోని దేశముఖి గ్రామంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన గ్రామసభ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్, ఐపీఎస్ హాజరై రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన తర్వాత బాధపడటం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమన్నారు. యువత అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు రూపొందించబడ్డాయని, ప్రతి కుటుంబం రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే, అభిలాష బిష్ట్ స్థానిక యువకులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, ఆర్డీవో, తహసీల్దార్ సంబంధిత ఉన్నతాధికారులు, స్థానిక సర్పంచ్ జంగయ్య యాదవ్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

**నాటిన చెట్టును సంరక్షించాలి**

**సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్**



భువనగిరి,జూన్ 10(ప్రజాజ్యోతి)ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భువనగిరి, జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి పట్టణ సర్కిల్,ఇన్స్పెక్టర్ రమేష్ ఆసుపత్రి ఆర్ ఎం ఓ తో కలిసి ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చారు.గంజాయి వినియోగ దారులతో కలిసి జిల్లా హాస్పిటల్ ఆవరణలో మొక్కలు నాటారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,డ్రగ్స్ వినియోగదారుల్లో సామాజిక బాధ్యత పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు.అదే విధంగా ప్రజలు మత్తు పదార్థాల కు దూరం గా ఉండాలని వారిలో సానుకూల మార్పు,పరివర్తన తీసుకురా వడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ డి.రాంప్రసాద్ సబ్ ఇన్స్పెక్టర్,లక్ష్మీ నరసయ్య డి అడిక్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత టార్పిన్ కవర్లు పంపిణీ

**ఆలేరు జూన్ 10 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ఆరెగూడెం



గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ పెరబోయిన దివ్య మకర జ్యోతి కార్తీక్ బుధవారం అర్హులైన రైతులందరికీ టార్పిన్ కవర్లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లతా నాగరాజు, పంచాయతీ కార్యదర్శి జములా నాయక్, వార్డు సభ్యులు, యువకులు పాల్గొన్నారు

# నేడు హాలియాలో "త్రియారి లైవ్ బ్యాండ్"మ్యూజికల్ షో

హాలియా,జూన్10(ప్రజా జ్యోతి)

హాలియా పట్టణంలోని ఓ పాఠశాలలో గురువారం సాయంత్రం నిర్వహించనున్న త్రియారి లైవ్ బ్యాండ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.బుధవారం టైమ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం లో అఖిలేశ్వర్ రెడ్డి తన సొంత ఊరిలోనే ప్రత్యక్ష సంగీత ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించనున్నట్లు తెలిపారు. సంగీతం ఎనర్జీ,భావోద్వేగాలతో కూడిన ఎమోషన్స్ కలగలిపిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి,కత్తి కోటిరెడ్డి,చెన్ను రానా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరులో గంజాయి విక్రయాలపై పోలీసుల ఉక్కుపాదం

## ఇద్దరు నిందితుల అరెస్ట్, 150 గ్రాముల గంజాయి స్వాధీనం




**ఆలేరు, జూన్ 10: ప్రజా జ్యోతి**

ఆలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలపై పోలీసులు మరోసారి ఉక్కుపాదం మోపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామ శివారులో బైపాస్ రహదారి వద్ద గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఆలేరు ఇన్స్పెక్టర్, మోటకొండూరు ఎస్ఐ తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద సుమారు 150 గ్రాముల గంజాయి లభ్యమైంది. విచారణలో వారు మహారాష్ట్ర రాష్ట్రంలోని బల్హార్షా ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసి ఆలేరు ప్రాంతానికి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు వెల్లడైంది.

పోలీసులు అరెస్ట్ చేసిన నిందితుల్లో సాయిగూడెం గ్రామానికి చెందిన సంగి రాము (18), ఆలేరు పట్టణంలోని బృందావన్ కాలనీకి చెందిన చింతకింది మణికంట (17) ఉన్నారు. వారి వద్ద నుంచి 150 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలేరు ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, గంజాయి వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, గంజాయి అమ్మేవారిపైనా, వినియోగించే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కేసు దర్యాప్తు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ శ్రీ అక్షాంశ్ యాదవ్, ఐపీఎస్, డీఎస్పీ శ్రీ పి. శ్రీనివాస్ నాయుడు పర్యవేక్షణలో కొనసాగుతుండగా, ఆలేరు ఇన్స్పెక్టర్ డి. యాలాద్రి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోని సన్మానించిన గ్రామ పంచాయతీ సిబ్బంది.....



**మోతె, మే 10 (ప్రజా జ్యోతి):**

మోతె మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో బి. సందీప్ కుమార్‌ను మోతె మండల గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సందీప్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీ కార్మికులందరికీ బీమా (ఇన్సూరెన్స్) సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల రవిచంద్ర, మండల అధ్యక్షుడు నవీలే నాగరాజు, ఉపాధ్యక్షుడు వట్టికూటి అవిలయ్య, సలహాదారులు జలగం తిరపయ్య, గజ్జి లింగయ్య, సైదాబు, వీరారెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే సంక్షేమ పధకాలను సద్వినియోగం చేసుకోండి

## మున్సిపాలిటీ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి

**భువనగిరి,జూన్ 10(ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణ మున్సిపా లిటీ పరిధిలోని 29"వ వార్డు లో ప్రజాపాలన పట్టణ ప్రణాళిక వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న కమిషనర్,నేడు పట్టణ ప్రణాళిక చివరి రోజు అయినందున రాష్ట్ర ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన ఇట్టి ముగింపు సభలలో పట్టణ ప్రజలకు సాలిడ్ వెస్ట్ మేనేజిమెంట్ రూల్స్,2026, జల్ సంచయ్ జల్ భగీరత పథకం క్రింద ఇంకుడు,గుంతల నిర్మాణం చేపట్టుట,మురికి కాలువల శుభ్రం చేయుట మరియు పూడిక,తీయు పనులు వర్షాకాల సంసిద్ధత పై కార్యా చరణ,ప్రణాళిక మంచి నీటి సరఫరా మరియు నిర్వహణ, నీరు నిలువ ప్రాంతాల నివారణ,మరియు పారి శు ద్ధ్యం,రోడ్ల నిర్వహణ మరియు వీది దీపాలు, మొక్కలు మరియు పర్యావరణ సంరక్షణ కార్యక్రమములు మరియు ఫిర్యాదుల పరిష్కారం వంటి పలు అంశాలపై అవగాహన కల్పించుటకు గాను వార్డు సభలలో చర్చించడం జరిగిందని అన్నారు. ప్రజలందరూ కూడా ఇట్టి విషయాలలో అవగాహన పెంచుకొని ఇట్టి పనులను వార్డులలో చేపట్టాలని సూచించారు. అలాగే వైస్ చైర్మన్,మాట్లాడుతూ వార్డు లో ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదర్శ వార్డు గా తీర్చి దిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు,వార్డు అధికారులు,మహిళా సంఘాల వారు,వార్డు ప్రజలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# నడిగూడెంలో చెరువు పూడికతీత పనులు ప్రారంభం .

**నడిగూడెం, జూన్ 10, ప్రజా జ్యోతి :**

నడిగూడెం మండల కేంద్రంలోని చౌదరి చెరువు నందు ఉపాధి కూలీల ద్వారా చేపట్టిన చెరువు పూడిక తీత పనులను బుధవారం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువు పూడికతీత పనులను ఉపాధి కూలీలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఉపాధి కూలీలందరికీ వంద రోజులు పని దినాలు కల్పించే విధంగా పనులను గుర్తించాలని ఫీల్డ్ అసిస్టెంట్ పద్మకు సూచించారు. మట్టి అవసరమైన రైతులు తమ వ్యవసాయ భూములకు తోలుకోవాలని సూచించారు. ఉపాధి కూలీలు పనులు



చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు, విద్య వైద్య సౌకర్యాలలో రాయితీల కోసం పోరాడుతాం

## – టి డబ్ల్యూ జే ఎఫ్ నాయకులు


## సరస్వతి శిశు మందిర్ లో నూరు శాతం, లిటిల్ కిడ్స్ లో 50 శాతం రాయితీ ప్రకటించిన చెన్నూరి రవికుమార్

**మిర్యాలగూడ, జూన్ 10,( ప్రజాజ్యోతి ):**

జర్నలిస్టుల సమస్యల పోరాటం దేంగా పనిచేసే ఏకైక సంస్థ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టి డబ్ల్యూ జె ఎఫ్ ) అని కేంద్ర,రాష్ట్ర కమిటీ సభ్యులు గుండా మహేష్, గుండెపురి వెంకన్నలు అన్నారు. బుధవారం పట్టణంలోని బీసీ భవన్ లో టి డబ్ల్యూ జేఎఫ్ జిల్లా అధ్యక్షుడు అయుబ్ అధ్యక్షతన జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు దక్కాలని అనేక రకాలుగా పోరాడి సాధించిన ఘనత టి డబ్ల్యూ జేఎఫ్ దే నన్నారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా సుమారు 80 మంది కి పైగా ఇంటి స్థలాలు ఇప్పించడం జరిగిందన్నారు. అదే ఇళ్ల స్థలాలలో స్థానిక శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి ని ఒప్పించి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. దీనితోపాటు జర్నలిస్టులుగా మధ్యతరగతి జీవితాలతో తల్లడిల్లే విలేకరుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ ఇప్పించేలా పోరాడుతామన్నారు. అదేవిధంగా ఐఎంఐ బాధ్యులతో మాట్లాడి వైద్య సేవలు 50 శాతం రాయితీ ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్, టి డబ్ల్యూ జె ఎఫ్ సభ్యుడు సరస్వతీ శిశు మందిర్ కరస్పాండెంట్ గా పనిచేస్తున్న చెన్నూరి రవికుమార్ తన పాఠశాలలో ఒకటి నుంచి ఏడో తరగతి వరకు చదివే జర్నలిస్టుల పిల్లలకు నూరు శాతం ఫీజు రాయితీ ఇస్తానని, అదేవిధంగా తాను డైరెక్టర్ గా ఉన్న హౌసింగ్ బోర్డు లోని లిటిల్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 50 శాతం జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయటం గమనార్హం. రవికుమార్ చూపిన ఔదార్యాన్ని టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు ముక్తకంఠంతో కొనియాడుతూ హర్షం వ్యక్తం చేశారు. తమ పోరాటంలో ఇదొక మైలురాయిగా మిర్యాలగూడలో నిలిచిపోతుందని




అన్నారు. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో సభ్యత్వాలు పూర్తిచేసి నూతన కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, గద్దల జయరాజ్, గౌరవ అధ్యక్షుడు ఖాజా హమీదుద్దీన్, సీనియర్ విలేకరులు పాలకూరి నాగరాజు, మనోజ్ కుమార్, అరుణ్ కుమార్, కందుల రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# అర్హుడైన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు కల్పించేలా బిఎల్ఏలు కృషి చేయాలి..!

## – శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ, జూన్ 10,( ప్రజాజ్యోతి ):**

ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైనవి ఓటు హక్కు అని, అర్హుడైన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు కల్పించేలా బూత్ లెవెల్ ఏజెంట్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. బుధవారం టి పి సి సి ఆదేశాల మేరకు మండలంలోని బాధలాపురం విఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గస్థాయి బూత్ లెవెల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, పిసిసి అధ్యక్షుడుపున్నా కైలాష్ నేత, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి మాసనపల్లి లింగాజీ లతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి ప్రజలకు మధ్య బూత్ లెవెల్ ఏజెంట్లు వారధిలా ఉంటారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్ ఐ ఆర్ ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, ఓట్ల తొలగింపు ప్రక్రియలపై బి ఎల్ ఏ లు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజాస్వామ్య వికాసానికి బూత్ లెవెల్ ఏజెంట్లు పునాది అని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన లెవెల్ ఏజెంట్లకు పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇచ్చారు. అనేక ప్రశ్నలకు సమాధానం ఇస్తూ రాబోయే నూతన ఓటర్ లిస్టు ప్రక్రియ కోసం చేపట్టాల్సిన అంశాలను కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు బూత్ లెవెల్ ఏజెంటు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులు సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి .. సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం, జూన్ 10, ప్రజా జ్యోతి:**

ప్రభుత్వ సబ్సిడీపై అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారులు సబ్సిడీపై అందిస్తున్న జిలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం కొరకు సబ్సిడీపై విత్తనాలు అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం 50% సబ్సిడీ పోను 30 కేజీల జీలుగు విత్తనాల బ్యాగ్ ధర 2450 రూపాయలు అని, జీలుగు విత్తనాలు కావాల్సిన రైతులు భూమి జిరాక్స్ పత్రంతోపాటు, ఆధార్ కార్డు తీసుకొని రావాలని సూచించారు. 30 కేజీల జీలుగు విత్తనాలు రెండున్నర ఎకరాలకు చల్లుకోవచ్చు అని తెలిపారు. రైతులు జిలుగులు వేయడం వల్ల నత్రజని వాడకం తగ్గుతుందని, రసాయన మందుల పిచికారి వాడకం కూడా తగ్గుతుందని తెలిపారు. పచ్చి రొట్టె భూమిలో కలియ దున్నడం వల్ల భూమిలోని పోషకాలు మెరుగుపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో మాల్సుర్, సీఈఓ కిరణ్, ఏఈఓ వెంకటరెడ్డి, ఉపేందర్, రైతులు ఎలక సంజీవరెడ్డి, మెడిసిన మెట్ల రాజశేఖర్, చిమట వీరబాబు, నక్క రమేష్, తదితరులు పాల్గొన్నారు



# బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి 45 రోజుల జైలు శిక్ష

చివ్వెంల జూన్ 10 (ప్రజాజ్యోతి):బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన ఓ వ్యక్తికి 45 రోజుల జైలు శిక్ష విధించినట్లు చివ్వెంల ఎస్సై మహేశ్వర్ తెలిపారు.మండలంలోని దూరాజ్‌పల్లి గ్రామానికి చెందిన రాపాణి శ్రీను గతంలో జరిగిన కొట్లాట కేసులో నిందితుడిగా ఉండగా,అతడిని 2025 నవంబర్ 4న మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (తహసీల్దార్) ఎదుట సత్ప్రవర్తనకు సంబంధించి బైండోవర్ చేసినట్లు చెప్పారు.అయితే బైండోవర్ అమల్లో ఉండగానే అతడు మరో కేసులో పాల్గొని నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించినట్లు తెలిపారు.దీంతో బుధవారం అతడిని తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా, బైండోవర్ నిబంధనల ఉల్లంఘనకు రూ. 3,00,000 లక్షల జరిమానా విధించారు.జరిమానా మొత్తాన్ని చెల్లించకపోవడంతో తహసీల్దార్ ఉత్తర్వుల మేరకు అతడికి 45 రోజుల జైలు శిక్ష విధించి జైలుకు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.బైండోవర్ చేయబడిన వ్యక్తులంతా సత్ప్రవర్తనతో ఉండాలని,నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై మహేశ్వర్ హెచ్చరించారు.



# ప్రజా భాగస్వామ్యంతో ముగిసిన వార్డు సభలు..

## కార్పొరేషన్ పరిధిలో నాల్గవ చివరి విడత వార్డు సభలతో విజయవంతం..

## వార్డు సభలు నగరాభివృద్ధి ప్రణాళికలకు బలమైన పునాది..

## మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్ర.







**నల్గొండ జూన్ 10,(ప్రజా జ్యోతి ):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" ప్రత్యేక వార్డు సభల కార్యక్రమం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నేడు నాల్గవ, చివరి విడత వార్డు సభలతో విజయవంతంగా ముగిసింది. చివరి విడతలో భాగంగా 11, 31, 32, 33, 34, 35, 36, 37, 41, 43, 47 అలాగే 48లలో ప్రత్యేక వార్డు సభలు నిర్వహించగా, ప్రజలు, కార్పొరేటర్లు, వార్డు అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్ర మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా నగర ప్రజల అభిప్రాయాలు, అవసరాలు, సమస్యలు మరియు అభివృద్ధి సూచనలను నేరుగా తెలుసుకునే అవకాశం లభించిందన్నారు. ప్రజల సహకారం, భాగస్వామ్యంతో నిర్వహించిన వార్డు సభలు నగరాభివృద్ధి ప్రణాళికలకు బలమైన పునాది వేశాయని పేర్కొన్నారు.వార్డు సభలలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్--2026, ఫోర్ వేస్ట్ సెగ్రిగేషన్, "జల్ సంచయ్ -- జల్ భాగీధారి" కింద వర్షపు నీటి సంరక్షణ, వర్షాకాల సన్నద్ధత చర్యలు, డ్రైనేజీల నిర్వహణ, నిరంతర తాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నివారణ, రహదారులు మరియు వీధి దీపాల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, హరితహారం మరియు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రతి వార్డులో స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రజా సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు మరియు సూచనలు స్వీకరించారు. అందిన ప్రతిపాదనలను నమోదు చేసి, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లలో నాలుగు విడతలుగా నిర్వహించిన వార్డు సభలు విజయవంతంగా పూర్తికావడం పట్ల కమిషనర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన గౌరవ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వార్డు అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు మరియు నగర ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సూచనలు, అభిప్రాయాలు మరియు అవసరాలను సమగ్రంగా పరిశీలించి భవిష్యత్ నగరాభివృద్ధి ప్రణాళికల్లో పొందుపరుస్తామని, ప్రజలకు మరింత మెరుగైన పౌర సేవలు అందించేందుకు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని కమిషనర్ స్పష్టం చేశారు. "ప్రజలతో కలిసి -- ప్రజల కోసం -- ప్రజల అభివృద్ధే మా లక్ష్యం" అనే భావనతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఆయన పేర్కొన్నారు.




# నెహ్రూ రికార్డును అధిగమించిన మోదీ.. ప్రధానిగా సరికొత్త చరిత్ర

**కరీంనగర్,**

భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కువ కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును నరేంద్ర మోదీ బ్రేక్ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందిస్తున్న రికార్డు మోదీ పేరిట లిఖించబడిందని ఆయన కొనియాడారు.బండి సంజయ్ మాట్లాడుతూ.. 'రాబోయే 2047 సంవత్సరం వరకూ నరేంద్ర మోదీయే దేశ ప్రధానిగా కొనసాగాలి. విప్లవాత్మక నిర్ణయాల వల్ల ప్రపంచ దేశాల ముందు భారతదేశ కీర్తి ప్రతిష్టలు శరవేగంగా పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే భారత్‌ను 'విశ్వగురు' స్థానంలో నిలబెట్టడం ఖాయం' అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ వ్యవహారంపై మీడియా అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందించారు. ఆ వివాదం పూర్తిగా ఎన్నికల కమిషన్ (జుజ×) పరిధిలోని అంశమని, చట్టప్రకారం ఈసీనే దానిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# కో-లివింగ్ హాస్టల్స్‌పై కమిటీ వేయాలి: ప్రభుత్వ సలహాదారు వీహెచ్

**హైదరాబాద్,**

ప్రస్తుత సమాజంలో యువతీ యువకులు కలిసి ఉండే 'కో లివింగ్ హాస్టల్స్' సంస్కృతిపై సర్వత్రా చర్చ నడుస్తున్న వేళ.. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ హాస్టల్స్ నిర్వహణ తీరు, అక్కడ అసలు ఏం జరుగుతోంది, యువత ఏ విధంగా ప్రభావితమ వుతోంది అనే అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వీహెచ్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం నడుస్తున్న కో-లివింగ్ హాస్టల్స్‌లో అసలు ఏం జరుగుతుందో క్షుణ్ణంగా పరిశీలించాలి. అక్కడ చోటుచేసుకుంటున్న పరిస్థితులపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలి. అలా చేసిన తర్వాతే వాటిని పూర్తిగా రద్దు చేయాలా? లేక కఠినమైన నిబంధనలను అమలు చేయాలా? అన్న విషయంపై స్పష్టత వస్తుంది. ఇలాంటి హాస్టల్స్ పరిధిలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే సమాజంలో, మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కో-లివింగ్ హాస్టల్స్‌లో అమ్మాయిల తప్పా? లేక అబ్బాయిల తప్పా? తెలుసుకోవాలి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే కమిటీ ద్వారా సమగ్ర విచారణ జరిపించి, నివేదిక ఆధారంగా ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలి' అని అన్నారు.